


# డబుల్ ఇళ్లలో నివాసం ఉండాల్సిందే

- పేదలకు డబుల్ ఇళ్ళు గడువులోగా ఎంపిక పూర్తి చేయాలి
- కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, అర్హులైన పేదలకు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. మిగతా 2లో..



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం । 19 । మార్చి । 2026



# హైవే లింక్ రోడ్డుకు రోడ్డెక్కిన ప్రజలు

2 లో..

# మొరాయించిన కంప్యూటర్లు నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

- నర్వ తహాశీల్దార్ కార్యాలయంలో వారం రోజులుగా నిలిచిపోయిన భూమి రిజిస్ట్రేషన్లు
- నిత్యం తహాశీల్దార్ కార్యాలయం ముందు రైతుల పడిగాపులు




**మక్తల్, అక్షిత ప్రతినిధి :** మండల కేంద్రంలో వారం రోజులుగా నర్వ తహాశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. నిత్యం తహాశీల్దార్ కార్యాలయం ముందు రైతులు పడిగావుల కాస్తున్నారు.అప్పట్లో నర్వ మండల తహాశీల్దార్ మల్లారెడ్డి సెలవుల పై వెళ్లగా అనంతరం కాళీ లో ట్రైనీ కలెక్టర్ నర్వ తహాశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించారు.అంతలోపు నారాయణపేట కలెక్టర్ బదిలీ కాగా నర్వలో పని చేసే ట్రైనింగ్ కలెక్టర్ నర్వ నుంచి వెళ్లిపోగా అదే స్థానంలో గతంలో పని చేసిన ఎమ్మార్వో మల్లారెడ్డి విధుల్లో చేరారు. మల్లారెడ్డి గత సోమవారమే రిజిస్ట్రేషన్ మిగతా 2లో..



# ఆస్పత్రి పనులను వేగిర పర్చాలి

- కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి పనులపై కలెక్టర్ పరిశీలన
- నాణ్యతతో, గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
- షెడ్యూల్డ్ కులాలకు 36 షాపింగ్ కాంప్లెక్స్‌ల కేటాయింపు
- కల్వకుర్తిలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష,
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి :** కల్వకుర్తి పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,నిర్మాణ స్థలాన్ని సందర్శించి, ఇప్పటివరకు పూర్తైన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు మిగతా 2లో..

- సభ ఐక్యతకు...
- మారింది వివాద వేదికగా
- జిల్లా అధ్యక్షుడి ఎంపిక చెల్లదంటూ పలువురు సర్పంచుల ప్రకటనలు

# సర్పంచుల సభలో అధ్యక్ష డ్రామా..?




**భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత బ్యూరో:** భద్రాచలంలో ఈనెల 17న రెడ్డి సత్రంలో జరిగినటువంటి సర్పంచుల ఐక్యవేదిక సమావేశంకు భద్రాచలం సర్పంచ్ పూనెం క్రిష్ణ పిలుపు మేరకు సర్పంచులంతా సభకు హాజరవ్వడం జరిగింది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే సర్పంచుల యొక్క ఐక్యమత్యం చూపటం కోసం, భవిష్యత్తు రోజుల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై, సర్పంచుల యొక్క సాధక బాధలు తెలియజేయడం వంటి మొదలైన ఒక వేదిక ఉండాలని ఈ సభ ఉద్దేశించి నిర్వహించడం జరిగింది. కానీ ఈ అధ్యక్ష పదవి జిల్లాస్థాయి ఎంపిక అని ఎవరికి కూడా ఎటువంటి సమాచారం లేదు కేవలం ఆ సమావేశానికి హాజరైనటువంటి సర్పంచులను ఆసరాగా చేసుకుని జిల్లా స్థాయి ఎన్నిక నిర్వహించాలని అప్పటికప్పుడే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందుకు అన్ని మండలాల సర్పంచులు పూర్తిస్థాయిలో రాలేదు కాబట్టి ఆ యొక్క ఎన్నిక మరుసటి తేదీన నిర్వహించాలని కొంతమంది సర్పంచులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ఆ యొక్క ఎన్నికలకు ముందు, సభలో సమావేశమైనప్పుడు కనీసం ఓటింగ్ కూడా నిర్వహించకుండా సర్పంచుల ఆమోదం తెలపకుండానే, అభిప్రాయ సేకరణ జరగకుండానే తెల్ల కాగితంపై ఎవరి హోదా ఏమిటి అనేది నిర్ణయిస్తూ జిల్లా అధ్యక్షులుగా కార్యదర్శులుగా ప్రకటించడం జరిగింది. ఈ ప్రకటన వినగానే మిగతా సర్పంచులు అందరు కూడా ఈ యొక్క ఎన్నిక సరైనది కాదు కనీసం సర్పంచులమైన మా అభిప్రాయం తీసుకోకుండా ఓటింగ్ విధానమే లేకుండా ఇలా ఏకపక్షంగా ఎలా నిర్ణయిస్తారు. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవటం కరెక్ట్ కాదని, అలాగే బరిలో పలువురు భ్యర్థులు పోటీగా నిలిచిన తర్వాత అది ఎలా ఏకగ్రీవం చేస్తారని ఇది ముమ్మాటికి వారి స్వార్థం కోసం చేస్తున్నట్లుగా ఉంది అని, కాబట్టి ఈ ఎన్నికను మేము ఆమోదించమని చెప్పేసి, సర్పంచులు అంత కలిసి (బైకాట్) తిరస్కరించడం జరిగింది.

### తెల్ల కాగితంపై సంతకాల హై డ్రామా ...!

రాష్ట్ర సంఘం నుంచి వచ్చినటువంటి భూమన్న యాదవ్ కనీసం సర్పంచులను, వారి మిగతా 2లో..

# హైవే లింక్ రోడ్డుకు రోడ్డెక్కిన ప్రజలు

- ధర్నా.. రాస్తా రోకో
- జిల్లా కలెక్టర్‌తో భేటీకి పోలీసుల హామీతో విరమణ
- సమస్య పరిష్కారానికి కలెక్టర్ హామీ

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ఆసిఫాబాద్ పట్టణానికి హైవేతో ప్రధాన లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణ ప్రజలు ఆందోళనకు దిగారు. రాత్రి కురిసిన వర్షానికి గుంతలమయంగా ఉన్న లింక్ రోడ్డులో ఇద్దరు ద్విచక్రవాహనదారులు జారి పడిపోవడంతో ఆ ప్రాంతవాసులు ఆందోళనకు దిగారు.

వీరికి పట్టణ ప్రజలు తోడవడంతో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. గంటకు పైగా సాగిన రాస్తారోకోతో ఇరువైపులా వాహనాలు బారులు తీరి నిలిచి పోయాయి. ఆర్టీసీ బస్సులను ప్రత్యామ్నాయ మార్గాల గుండా పంపించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన విరమించాలని కోరినప్పటికీ ఆందోళనకారులు అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇస్తే తప్ప విరమించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. గత నాలుగేళ్లుగా అధికారులకు, నాయకులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోకపోగా ఎక్కడ వేసినా గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని స్పష్టమైన హామీ ఇస్తే తప్ప ఆందోళన విరమించేది లేదన్నారు. దీంతో ఎస్ ఐ కమలాకర్ ఆందోళనకారులతో మాట్లాడి కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్తా అని హామీ ఇచ్చి ఆందోళన విరమింపచేసి ఐదుగురు ప్రతినిధుల బృందాన్ని కలెక్టర్ దగ్గరికి తీసుకువెళ్లారు.



### సమస్య పరిష్కారానికి కృషి చేస్తా : జిల్లా కలెక్టర్ హరిత

గుండి రోడ్డు మార్గంలో హైవే ప్రధాన లింక్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ కె. హరిత సమస్యపై తనని కలిసేందుకు వచ్చిన పట్టణ ప్రజల ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. సమస్య నిధులతో ముడిపడి ఉన్నందున కాలపరిమితితో కూడిన హామీ ఇవ్వలేనని, తన పరిధి అన్ని పరిష్కార మార్గాలను అన్వేషించి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సమస్య ఏదైనా ఉంటే రాస్తారోకోలకు పాల్పడి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని, తనను నేరుగా సంప్రదించి, సమస్యలు తెలపాలని సూచించారు.



## మొరాయించిన కంప్యూటర్లు
## నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

కొరకై లాగిన్ తీసుకోవాలి. లాగిన్ రాకపోవడంతో గత సోమవారం నుంచి లాగిన్ ఆగిపోవడంతో రైతులు డైలీ ఉదయం నుండి సాయంత్రం వరకు ఎమ్మార్వో ఆఫీసు వద్ద పడిగావులు కాస్తున్నారు. ఆకలి,దప్పిక వదిలి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నరకయాతన పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి భూముల రిజిస్ట్రేషన్ కు త్వరగా అనుమతివ్వాలని రైతులు కోరుతున్నారు.

## ఆస్పత్రి పనులను వేగిర పర్చాలి

(మొదటిపేజీ తరువాయి)

తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి రాజీ పడకుండా నిర్మాణాన్ని కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, అవసరమైన వనరులు సమకూర్చి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు ఈ ఆసుపత్రి కీలకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో షెడ్యూల్డ్ కులాలకు కేటాయించాల్సిన 36 షాపింగ్ కాంప్లెక్స్‌లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటికే విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం డ్రా విధానంలో షాపుల కేటాయింపు ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## డబుల్ ఇళ్లలో నివాసం ఉండాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం సమావేశ మందిరం నుండి హౌసింగ్ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పూర్తయిన నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎల్2 లిస్ట్ నుండి అర్హులైన పేదలను ఎంపిక చేసి, జిల్లా మంత్రి ఆమోదంతో గజిటెడ్ అధికారుల ద్వారా ధృవీకరించి కేటాయింపులు చేయాలని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పొందిన లబ్దిదారులు తప్పనిసరిగా తమకు కేటాయించిన ఇండ్లలో నివాసం ఉండాలని, ప్రస్తుతం నివసించని వారికి నోటీసులు జారీ చేసి మార్చి 31లోపు నివాసం ప్రారంభించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయాలని, లేనిపక్షంలో ఏప్రిల్ మొదటి వారంలో ఇండ్ల కేటాయింపులు రద్దు చేసి ఇతర అర్హులకు కేటాయిస్తామని హెచ్చరించారు. అన్ని హౌసింగ్ కాలనీలలో విద్యుత్ సరఫరా, త్రాగునీరు, పరిశుభ్రత వంటి మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఇంకా ఎల్2 లిస్ట్ మిగిలి ఉంటే, ఒక ఎకరానికి పైగా భూములను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూమ్ కాలనీలలో ఉన్న దుకాణాలను వేలం వేయడం ద్వారా వచ్చిన నిధులను కాలనీల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. అధికారులందరూ నిర్లక్ష్యం చేయకుండా సమన్వయంతో పని చేసి, నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె.శ్రీనివాస్, జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.చాంప్లా నాయక్, ఆర్డీఓలు, తహసీల్దార్లు, హౌసింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల సభలో అధ్యక్ష డ్రామా..?

(మొదటిపేజీ తరువాయి)



ఆవేదనను పట్టించుకోకుండా కేవలం తెల్ల కాగితంపై రాసినటువంటి పేర్లనే అధ్యక్షుడిగా ప్రకటిస్తూ వాళ్లకు నచ్చిన విధంగా చేసుకుంటూ పోయారు తప్పితే అభ్యంతరాలు తెలిపినటువంటి సర్పంచులను గాని, సర్పంచుల యొక్క ఆమోదాన్ని గాని, పరిగణంలోకి తీసుకున్న దాఖలు లేవు. ఎవరికి నచ్చినట్లుగా వారికి వారే ప్రకటనలు చేస్తుండటంతో మిగతా మండల అశ్వాపురం, మణుగూరు, పినపాక, గుండాల, ఆళ్లపల్లి, దంపేట, అశ్వరావుపేట, దుమ్మగూడెం, చర్ల, అన్నపురెడ్డిపల్లి, మొదలైన గ్రామపంచాయతీ సర్పంచులు అందరూ కూడా ఆ సభ నుండి వెళ్లిపోవడం జరిగింది. కనీసం అధ్యక్షుడిగా అని చెప్పుకునే సారపాక సర్పంచ్ కిషోర్ మిగతా సర్పంచులను ఒక కోఆర్డినేషన్ చేసుకొని ఎన్నిక నిర్వహించాల్సింది పోయి, ఆయనే అధ్యక్షుడు అని చెప్పేసి స్టేట్మెంట్, పత్రిక ప్రకటనలు చేస్తూ సోషల్ మీడియాలలో హల్చల్ చేయడం అనేది ఇది చాలా దారుణమైన విషయం. ఒక గౌరవ పదవిలో ఉంటూ ఇలాంటి చిల్లర రాజకీయం చేయడం నిజంగా సిగ్గుచేటు. అంతేకాకుండా ఆయన నిజంగా ఓటింగ్ విధానం లో గెలిచే అవకాశం ఉంది అని అంటే బరిలో ఉన్న అభ్యర్థితో పోటీపడి గెలవచ్చు కదా! అంతేగాని ఇలాంటి చిల్లర రాజకీయాలు ,చిల్లర వేషాలు వేస్తూ ఒకరి గెలుపును అనగదొక్కే ప్రయత్నం చేస్తూ.. సర్పంచులకు కనీస విలువలు ఇవ్వకుండా ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదు.

### ముదురుతున్న జిల్లా కమిటీపై వివాదం

నిజంగా సారపాక సర్పంచ్ అయినటువంటి కిషోర్ ఏకగ్రీవంగా గెలిచానని చెప్పుకుంటున్నారు కదా! మరి అయితే ఓటింగ్ ఏ విధంగా జరిగిందా! దానికి సంబంధించిన ఫోటోలు ఆధారాలు చూపించగలడా ..? కిషోర్ ను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు సర్పంచులు అందరూ సంతకాలు చేసినటువంటి తీర్మానాన్ని చూపగలరు.? ఇవేమీ లేకుండా కేవలం నేను అధ్యక్షుడిగా గెలిచానని చెప్పుకుంటున్న ఆ సర్పంచ్ ఆయనతో పాటు కొందరు అభ్యర్థులు ,పాలకవర్గం అని చెప్పుకుంటున్నారో... వాళ్ల పూర్తి వివరాలు చెప్పగలుగుతారా..? ఆ గెలుపులో వర్కింగ్ అధ్యక్షులు ఎవరున్నారు.? వారి పేరు ఏంటో చెప్పగలుగుతారా.. ? భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సర్పంచ్ లు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర సంఘం నుంచి వచ్చినటువంటి భూమన్న యాదవ్ కనీసం సర్పంచుల అభిప్రాయాలను పట్టించుకోకుండా కేవలం తెల్ల కాగితంపై సంతకాలు చేపించుకొని ఏకపక్షంగా అధ్యక్షుని ప్రకటించడంపై సర్పంచులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. శ్రీరామనవమి వేడుక పూర్తవగానే జిల్లాలోని అన్ని మండలాల సర్పంచులు సమావేశమై సర్పంచ్ సంఘం అధ్యక్షుడిని ఎన్నికోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ.. ఎవరైతే అధ్యక్షుడు అని చెప్పుకుంటున్నారో.. ఇది కేవలం ఒక బూటకం అని, అది వాస్తవం కాదు అని సర్పంచులు అందరం దీనిని మేం ఖండిస్తున్నామని పలువురు సర్పంచులు మీడియాకు వెల్లడించారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY





## పారిశుద్ధ్య కార్మికుల పని సేవలు గొప్పవి

**- గ్రామ సర్పంచ్ ఎం.శంకర్**

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేయకపోతే గ్రామమే కల ఉండదని గ్రామ సర్పంచ్ ఎం శంకర్ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం పారిశుద్ధ కార్మికులకు శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మన పల్లి గ్రామ సర్పంచ్ ఎం శంకర్ డిప్యూటీ సర్పంచి దేవి వెంకట్రాం అలాగే గ్రామ నాయకులు కాట్రావత్ రాములు నేనావత్ గోబ్రియా జాజల ఈదన్న ఎండి అజ్జు మల్లిఖాన్ గ్రామ యూత్ పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మరియు గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:**
కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం నల్లవారిపల్లి గ్రమంలో తెలగమళ్ళ పెద్ద జంగయ్య మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి 3000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు, తదుపరి జగన్ రెడ్డి 3000/-బిఆర్ఎస్



పార్టీ నాయకులు 7500/- మొత్తం 13500/- బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కలకొండ రాజేష్, వెంకటనారాయణ, సత్యనారి, జగన్,దార్ల మహేష్,తెలగమళ్ళ వంశీ,దండు కృష్ణ, రుద్రాక్ష మల్లేష్, కమల్ల యాదయ్య, శ్రీశైలం, పబ్బతి మల్లేష్, మల్లేష్, నరసింహ, లక్ష్మయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

**ఉచితంగా కూరగాయల పంపిణీ**

**మెదక్‌పల్లి గ్రామ సర్పంచ్ అవురుచింతల రమేష్**

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో రైతులందరికీ ఆరుతడి పంటలపై దృష్టి సాధించాలని ఉద్యాన శాఖ అధికారి హిమబిందు తెలిపారు. మెదక్ పల్లి గ్రామ సర్పంచ్ అవురుచింతల రమేష్ ఆధ్వర్యంలో ఉచితంగా కూరగాయల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో వివిధ సబ్సిడీల గురించి రైతులకు వివరించారు. ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు తక్కువ భూమిలో



ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. కూరగాయలు పండ్ల తోటలో ఆయిల్ ఫామ్ వంటి ఉద్యాన పంటల సాగు ద్వారా మార్కెట్లో మంచి ధర లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ సీతారాం ఉప సర్పంచ్ కసిరెడ్డి సుధాకర్ రెడ్డి విష్ణు గౌడ్ జగన్నాథం గౌడ్ గోదా కృష్ణయ్య దరువుల కృష్ణయ్య అవురుచింతల రాజు తిక్కల రాజు దామోదర్ రెడ్డి నారాయణ గౌడ్ బోయ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అప్పాయిపల్లి మరియు శ్రీరంగాపూర్లో ప్రత్యేక వైద్య శిబిరం

**జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్**

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి నప్పుడు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. బుధవారం లింగాల మండలంలోని అప్పా యి పల్లి మరియు శ్రీరంగాపూర్ లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, ఐటీడీఏ

శాఖ ఆధ్వర్యంలో ఆప్పాయిపల్లి మరియు శ్రీరంగాపూర్ ప్రత్యేక వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ విజయకృష్ణ చేతుల మీధుగా ప్రారంభం చారు.. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ డాక్టర్ కే రవికుమార్ మాట్లాడుతూ చెంచుల కోసం ప్రతి ఆవాసంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, కావున ప్రజలందరూ ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అప్పా యి పల్లి మరియు శ్రీరంగాపూర్ లో 105 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు, మందులు పంపిణీ చేశారు 40 మందికి క్ష వ్యాధి నిర్ధారణ కొరకు సంచార వాహనంలో ఎక్స్రే రే, రక్త పరీక్షలు నిర్వహించారు. అనుమానితులకు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం వలన వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభించడం వల్ల క్షయ వ్యాధి పూర్తిగా నయమ వుతుందని, క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని డిఎంహెచ్ ఓ



తెలిపారు.

క్షయ వ్యాధిగ్రస్తులు సంపూర్ణ చికిత్స తో పాటుగా, పోషకాహార కిట్టును పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. గర్భవతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు, అచ్చంపేట ప్రాంతీయ ఆసుపత్రికి ఆరోగ్య పరీక్షలకు వెళ్ళినప్పుడు 102 వాహన సేవలు వినియోగించుకోవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాధికారి డాక్టర్ సురేష్ బాబు లింగాల పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భూపాల్ పీఎం జన్మాన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష ఐటిడిఏ డాక్టర్ శరత్ అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బికులాల్, పర్యవేక్షకులు శాంతమ్మ .ఆరోగ్య కార్యకర్తలు స్వామీ లాల్. సోమని. జ్యోతి. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సరాది శుభాకాంక్షలు

**శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అందరికీ శుభం కలగాలి**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గురువారం జరుపుకోనున్న తెలుగు నూతన సంవత్సరాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. ఉగాది పచ్చడిలో ఉండే ఆరు రుచులు మన జీవితంలోని ఆరు భావాలను సూచిస్తాయని ఆయన పేర్కొన్నారు. తీపి, చేదు, వగరు, పులుపు వంటి రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడి అని, ఇది మన జీవితం కూడా ఎన్నో అనుభవాల సమాహారమని తెలియజేస్తుందని చెప్పారు. తెలుగు ప్రజలకు ఉగాది పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని శ్రీ పరాభవ నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి



సాధించాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో జీవనం సాగించాలని, ప్రతి ఒక్కరికీ శుభాలు కలగాలని, భోగభాగ్యాలతో ఆనందంగా జీవించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.




## పిల్లలను అక్రమ రవాణా చేస్తే చర్యలు

**- ఎంసీ తండా సర్పంచ్ నిరంజన్**

**అచంపేట్, అక్షిత ప్రతినిధి:** పిల్లలు అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవ ని సర్పంచ్ నిరంజన్ అన్నారు. బుధవారం లింగాల మండల పరిధిలోని మలోని చెరువు తండా గ్రామంలో కోనేరు స్వచ్ఛంద సంస్థ యాక్సిస్ టు జస్టిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల హక్కులను కాపాడుదాం. పిల్లలపై లైంగిక వేధింపులు చేయరాదు. బాల్య వివాహాలు చేయరాదు. పిల్లల అక్రమ రవాణా చేయరాదు అంటూ గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలం దరూ పాఠశాలలో ఉండాలని. బడి బయట ఇతర పనుల్లో ఉండరా దని చర్చించారు. గ్రామంలో బాల కార్మిక వ్యవస్థ మరియు బాల్య వివాహాలు జరగని గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు ఈ కార్యక్ర మంలో కోనేరు ఎన్జీవో ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్. పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్. పంచాయతీ కార్యదర్శి రేణుక. గ్రామస్తులు మోహన్ నిరంజన్ కృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ జన్మదిన వేడుకలు

**మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ జన్మదినశీ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీరపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా



కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..భవిష్యత్తులో మోహన్ మంచి రాజకీయ నాయకుడిగా ఎదగాలని మోహన్ పై ఎల్లప్పుడూ తన ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ అందే మోహన్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. మున్సిపల్ చైర్మన్ అంగనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

# నాణ్యమైన వస్తువులు, పరిమాణం, వస్తువుల ధర గురించి తెలుసుకునే హక్కు ప్రతి వినియోగదారుడుకి ఉంటుంది

**- జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి**

**యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్:**

బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో " సురక్షితమైన ఉత్పత్తులు, నమ్మకమైన వినియోగదారులు " అనే అంశం పై చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.కల్తీ వస్తువులను అధిగమించడానికి చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. విద్యావంతులకే కాక సామాన్యులకు కూడా సరైన న్యాయం జరిగినప్పుడే ప్రపంచం వినియోగదారుల దినోత్సవానికి సార్ధకత అని తెలిపారు.నాణ్యమైన వస్తువు సేవలను పొందడం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని అన్నారు.ప్రతి శాఖ యొక్క సమాచారతెలుసుకున్నప్పుడుఅ శాఖ పై అవగాహన ఉంటుందని అన్నారు. సురక్షితమైన ఉత్పత్తులు మాత్రమే అందు బాటులో ఉండేలా కృషి చేయాలని తెలిపారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ




అత్యధిక ప్రజలకు చెరువులో ఉండే శాఖ తమదే అని, గ్రామీణ అర్బన్ ప్రాంతాల్లో మహిళా సంఘాల సభ్యులకు, సంఘు బంధం సభ్యులకు వినియోగదారుల హక్కుల గురించి చెప్పడం జరిగింది. ఫింఛన్లు,ఉపాధిహామీ పథకం క్రింద అర్హులకు వేతనాలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఉచిత న్యాయ సేవలు కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100 సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి హరికృష్ణ, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,జిల్లా మెట్రాలిజీ అధికారి వెంకటేశ్వర్లు, వినియోగదారుల ఫోరం సభ్యులు,స్వచ్ఛంద సంస్థ ప్రతి నిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో వేడుకగా తెలుగు సంవత్సరాది ఉగాది

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో తెలుగు సంవత్సరాది పర్వదినం శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు సాంప్ర దాయబద్ధంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పంచకట్టు చీరకట్టు, లంగా ఓణి తెలుగు సాంప్రదాయ దుస్తులలో మురిసి పోయారు. తొలుత సూర్య భగవానుడికి ప్రకృతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేశారు. అనంతరం విద్యార్థులందరికీ ఉగాది పచ్చడి అందిం చారు. పాఠశాలను సాంప్రదాయకరంగా మామిడాకులు కొబ్బరాకు లతో శోభాయ మానంగా తీర్చిదిద్దారు. అనంతరం పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయ పర్వదినాలలో ఉగాది పర్వదినం తొలి రోజులలో వచ్చే పర్వదినమని, ఈ పర్వదినాన్ని తెలుగు సంవత్సరాదిగా తెలుగు లోగిళ్లలన్నింటిలో జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ పర్వదినం రోజు నాటికి ప్రకృతి మాత నూతన శోభను సంతరించుకుంటుందని తెలిపారు. ఈ తెలుగు సంవత్సరాదిని శ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరంగా పిలుస్తారు. 60 సంవత్సరాల తెలుగు సంవత్సరాల లో 33వ తెలుగు సంవత్సరం ఈ పరాభవనామ తెలుగు సంవత్సరాన్ని ప్రస్తుతం జరుపుకుంటున్నా




మని పేర్కొన్నారు. తెలుగువారి కుటుంబాలు అన్నింటిలో నూతన శోభ వెల్లివిరియాల అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వంగూర్ మండలంలో ఏటీసీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

**ఏటీసీకి అనువైన భూమి కేటాయింపుకు అధికారులకు ఆదేశాలు,**

**కొండారెడ్డిపల్లిలో ప్రభుత్వ భూమి పరిశీలించిన కలెక్టర్,**

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. కొండారెడ్డి పల్లి గ్రామంలో ఏటీసీ ఏర్పాటు కోసం అనువుగా ఉన్న భూమిని ప్రత్య క్షంగా సందర్శించిన కలెక్టర్, స్థల పరిమాణం, చేరుకునే మార్గాలు, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను భూమికి సంబంధించిన రికార్డులు, యాజమాన్య వివరాలు, అందు బాటులో ఉన్న విస్తీర్ణం వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేయడంలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మార్గదర్శకాలను తక్షణమే విడుదల చేయాలని వంగూర్ తహసిల్దార్‌ను





కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ భూమి ఎంపిక విషయంలో ఏటీసీకి చెందిన సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి, అన్ని పరిపాలనా అనుమతులను త్వరగా పూర్తిచేయాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ఏటీసీ భవన నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమయ్యేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవసరమైన నిధులు, సాంకేతిక సిబ్బంది, నిర్మాణ సంస్థల ఎంపిక వంటి అంశాలను సమయానుకూలంగా పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ప్రాంతీయ యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడంతో పాటు డిజిటల్, టెక్నికల్ రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించే అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ టంతో పాటు స్థానిక ఆర్థిక అభివృద్ధికి కూడా ఇది తోడ్పడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపల్, మండల తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.




# ముస్లింలకు రంజాన్ తోఫా అందజేసిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:** రంజాన్ పర్వదినం సందర్భం గా వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధి లో బుధవారం క్రిస్టల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈద్ కా తోఫా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు బహుమతులను అందజేసిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కార్పొరేటర్ లు ఫుర్ఖాన్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ ఆర్ డి ఓ సుమ, డిఎండబ్ల్యూ ఓ రమేష్, బల్దియా డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి తహసిల్దార్ లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన

**- తాడూరు ఎంపీడీవో ఆంజనేయులు**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**

తాడూరు మండలంలోని ఐతుల్ మరియు గోవిందాయ పల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారులతో మాట్లాడడం జరిగింది



త్వరగా పూర్తి చేయుటకు తగు సూచనలు చేసి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీవో హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచులు పాల్గొనడం జరిగింది

# ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ఫలహారం పంపిణీ

**ఆలేరు/ అక్షిత న్యూస్:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో, ఐ వి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సారాబు సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో ఆలేరు గవర్నమెంట్ ఆసుపత్రి లో రోగులకు, ఆస్పత్రిలో



పనిచేసే ఉద్యోగులకు అందరికీ అమావాస్య పర్వదినాన ఉదయం ఫలహారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంగపల్లి ఆంజనేయస్వామి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, తోట ప్రశాంత్, జిల్లా యువజన నాయకులు పడకంటి సందీప్, బచ్చు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో పదవతరగతి వార్షిక పరీక్షలు
# పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్:** బుధవారం తుర్కపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవతరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు,గైర్హాజరు వివరాలను సంబంధిత పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లను అడిగి తెలుసుకున్నారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులను ప్రధాన గేట్ వద్ద పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి పంపించాలని చెప్పారు. ప్రశ్నపత్రాలు,జవాబు పత్రాల డిపాజిట్ ను పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాలవద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రంలోకి ఇతర వ్యక్తులను వెళ్లకుండా చూడాలని అన్నారు.పరీక్ష కేంద్రాల చుట్టు పక్కల జీరాక్స్ కేంద్రాలు మూసివేసేలా చూసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగ రాదని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణుల ప్రత్యేక పూజలు

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో పలువురు విశ్వబ్రాహ్మణులు ఉగాది పండుగను పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమావాస్య సందర్భంగా ఉగాది పండుగ వేడుకలను నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఇంట్లో ఉగాది పూలు, గోగి, తీగ దారి పూలతో ప్రత్యేకంగా అలంకరించి మామిడి తోరణాలను ఏర్పాటు చేశారు. బ్రహ్మంగారు, అమ్మవారి చిత్రపటాలను ఏర్పాటు చేయడం తో పాటు పనిముట్లు , ఆయుధాలకు పూజలు నిర్వహించారు. వివిధ రకాల పిండివంటలతో నైవేద్యం సమర్పించారు. నూతన సంవత్సరంలో పాడిపంటలు అభివృద్ధి చెందాలని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు పలువురు విశ్వబ్రాహ్మణులు పేర్కొన్నారు.



## నవోదయలో సీటు సాధించిన భూక్యా గోపిక

**-గోపికకు పలువురు అభినందనలు.... సన్మానం**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** నవోదయ ఫలితాలలో కూసుమంచి మండలం మల్లాయిగూడెం శివారు రాజుతండా నివాసి భూక్యా నరేష్-రోజా దంపతుల కుమార్తె భూక్యా గోపిక నవోదయ సీటు సాధించారు.గోపిక కూసుమంచి విజేత కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకున్నారు.మారు మూల తండా నుంచి ఓ గిరిజన విద్యార్థి నవోదయ సీటు సాధించడంతో గ్రామంలో పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గోపికను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మల్లాయి గూడెం సర్పంచ్ బాదావత్ నరేష్ మాజీ సర్పంచ్ భూక్యా నాగేశ్వర్ రావు ఉప సర్పంచ్ జవ్వాజి లావణ్య వార్డు మెంబర్లు వాంకుడోతూ బుజ్జి దాసరి భద్రయ్య బాదావత్ ఆనంద్ కుమార్ జీపీవో బాలాజీ లైన్మెన్ రాందాస్ మల్లాయిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి గోపి గ్రామ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహనీయుల విగ్రహాల తొలగింపు
# ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**మహనీయుల ఆశయాలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**అధికారుల నిర్లక్ష్యం ప్రజల్లో అసంతృప్తి పెంచుతోంది**

**న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదు**

**తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న (బి.ఎన్)**



**నాగారం, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని గొట్టిపర్తి మన గ్రామ ప్రజల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయపోరాటానికి ప్రతీకలైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను 2011 జనవరి 3న ఎంతో గౌరవంతో, ప్రజల సహకారంతో ప్రతిష్ఠించడం జరిగింది. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న (బి.ఎన్) బుధవారం ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలు ప్రతిష్ఠించినప్పటి నుండి ఈ విగ్రహాలు కేవలం శిల్పాలు కాదు, సమానత్వం, స్వాభిమానం, హక్కుల కోసం పోరాడే ప్రతి ఒక్కరికి మార్గదర్శకాలు, ప్రేరణాస్రోతాలు. 17 సంవత్సరాలుగా ఈ మహనీయుల జయంతులు, వర్ధంతిలు ఘనంగా నిర్వహిస్తూ, వారి ఆశయాలను ప్రజల్లో చాటుతూ వచ్చామని తెలిపారు. అలాంటి పవిత్రమైన స్థలంలో ఉన్న విగ్రహాలను కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా, చట్టాన్ని పట్టించుకోకుండా బలవంతంగా తొలగించడం అనేది అత్యంత బాధాకరం, అసహ్యకరం అని అన్నారు. ఇది కేవలం ఒక సంఘటన కాదు, ఇది మా సమాజ గౌరవాన్ని దెబ్బతీయడానికి చేసిన ప్రయత్నమని తెలిపారు. మేము వెంటనే మండల తహశీల్దార్ కు, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాము, కానీ ఐదు రోజులు గడిచిన పోలీసులు సరైన చర్యలు తీసుకోకపోవడం చాలా విచారకరమని తెలిపారు. చట్టం అందరికీ సమానమైతే, చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై వెంటనే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చూపించడం ప్రజాస్వామ్య వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని తెలిపారు. మేము స్పష్టంగా చెబుతున్నాం ఎక్కడైతే బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని తొలగించారో, అదే ప్రదేశంలో తిరిగి ప్రతిష్ఠించాలి, అదే మా డిమాండ్, అదే మా హక్కు ఆ స్థలంలోని వేరే ఎవరి విగ్రహాన్ని పెట్టడానికి మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు.

మా మహనీయుల గౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖలు డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, ఇంకా స్పందన రాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ పోరాటం ఎవరిపై వ్యక్తిగతంగా కాదు, ఇది న్యాయం కోసం, మా హక్కుల కోసం, మా గౌరవం కోసం, మా మహనీయుల ఆశయాలను నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత, అధికారులు వెంటనే స్పందించి విగ్రహాలను అదే స్థలంలో తిరిగి ప్రతిష్ఠించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజల సహకారంతో, చట్టబద్ధ మార్గంలో మా పోరాటాన్ని కొనసాగిస్తామని, మా స్వరాన్ని ఎవరు అనచలేరని, మా హక్కులను ఎవరు దూరం చేయలేరని, న్యాయం జరిగే వరకూ ఉద్యమం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల, యశ్వంత్, చింతకుంట్ల హరిబాబు, అందే జంపయ్య, జీలకర్ర పరుశురాం, నాగేష్, సుధాకర్, గాలయ్య, వెంకన్న, శంకర్, శ్రీను, అవిలయ్య, పరశురాం, శ్రావణ్, రమేష్, శ్రీను, వెంకన్న, ఎల్లయ్య, అశోక్, రాజు, కొండయ్య, వీరయ్య, వెంకటేష్, ప్రశాంత్, సాయి, సతీష్, పవన్ కుమార్, వాసు, బన్నీ, బాబు, శోభన్, సంపత్, విజయ్, ఎల్లయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, కౌన్సిలర్ అనుమండ్ల స్వప్న రాణిలను శాలువాలు కప్పి సత్కరించారు. వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు అధ్యక్షత వహించారు.మహిళల సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనుమాండ్ల శ్రీకాంత్, కార్యదర్శి అల్లే శ్రీకాంత్, కోమటిపల్లి లింగయ్య, పసుపునూరి తిరుపతి, జంగిరాల లక్ష్మీనారాయణ, మహిళా సంఘం అధ్యక్షురాలు జంజీరాల పుష్పలత, కోశాధికారి అనుమాండ్ల క్రాంతి కుమారి, ప్రచార కార్యదర్శి గుజ్జా రేవతి తదితరులతో పాటు జయ, సుజాత, ప్రేమల, లహరి, పుష్పలత, రోషిని, కీర్తి తదితరులు పాల్గొన్నారు.



# గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి

**- కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:** నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, తెలకంటి గూడెంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. తెలకంటి గూడెంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న మొత్తం ఇండ్లు, ఇప్పటివరకు ప్రారంభించినవి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కాగా ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో నీటి ఎద్దడి ఉందని, ఎండాకాలం సమస్య ఎక్కువగా ఉంటుందని, అందువల్ల తాగునీటి సమస్య తీర్చాలని ఇందిరమ్మండ్ల గృహలబ్దిదారులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం దూరం నుండి పైపు లైను వేసుకుని నీటిని తెచ్చుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ విషయమై ఆర్డబ్ల్యుఎస్ ఏఈని తెలకంటి గూడెంకు పంపిస్తానని కలెక్టర్ చెప్పారు. తాగు నీటిని సరఫరా చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి తెలకంటి గూడెంకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాగునీటి పనులు మంజూరు ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా ఆయన పంచాయతి కార్యదర్శిని ఆదేశించారు.

# హిందీ పరీక్షా ప్రశాంతం

**జిల్లాలో పర్యటించి, పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ అదనపు సంచాలకులు విజయలక్ష్మి బాయి**

**కొల్లాపూర్‌లో అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్**

**తెలకపల్లిలో డిఇఓ రమేష్ కుమార్ పరీక్షా కేంద్రాలను తనిఖీ,**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి హిందీ పరీక్ష ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. 60 కేంద్రాలలో నిర్వహించిన పరీక్షల్లో 10652 మంది విద్యార్థులకుగాను 10634 మంది పరీక్షలు రాశారు. 18 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, రెండో రోజు హిందీ పరీక్షకు



99.83% హాజరు శాతం నమోదయిందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 60 కేంద్రాలలో పరీక్షలు, 2వ రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ అన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ అదనపు సంచాలకులు, జిల్లా పదో తరగతి పరీక్షల పరిశీలకురాలు విజయలక్ష్మి బాయి కల్వకుర్తి, ఊరుకొండ మండలాల్లో ఏర్పాటు చేసిన పలు పరీక్ష కేంద్రాలను ఆమె పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆమె ఆరా తీశారు. తాగునీరు, వైద్యశిబిరాన్ని పరిశీలించి, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు.

అదేవిధంగా కొల్లాపూర్ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ తనిఖీ చేశారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సి ఎస్, డిఓ లను ఆదేశించారు. డిఈఓ రమేష్ కుమార్ తెలకపల్లి మండల పరిధిలోని పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ, జిల్లా వ్యాప్తంగా 35 పరీక్ష కేంద్రాలను అధికారులు హిందీ తనిఖీలు చేసినట్లు డీఈవో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 25 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు డిఇఓ తెలిపారు. 2వ రోజు హిందీ ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డీఈవో రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**- మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం/అక్షిత బ్యూరో:** తెలుగు ప్రజల ముఖ్యమైన పండుగ ఉగాది సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ఐశ్వర్యం సంతోషం కలగాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరాన్ని సరికొత్త ఆశయాలు లక్ష్యాలతో ప్రారంభించి విజయాలను సాధించాలని తెలిపారు. రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని రైతులు కార్మికులు విద్యార్థులు వ్యాపారులు అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్న ఆయన ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మనిషి జీవితంలోని సుఖదుఃఖాలు విజయాపజయాలను సూచిస్తాయని వివరించారు. ప్రతి పరిస్థితిని సమానంగా స్వీకరించే ధైర్యం సహనం మనలో పెంపొందాలని తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో ఆనందం సౌభాగ్యం నెలకొనాలని సమాజంలో ఐక్యత సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగి సమాజ అభివృద్ధి దిశగా కృషి చేయాలని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## పద్మానాపల్లి గ్రామంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని పద్మా నాపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఐదు మంది వ్యవహరించారు. వారు ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తారో ఆ విధంగా ఉపాధ్యాయులుగా అయినటువంటి విద్యార్థులు తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. తేజస్విని



డీఈవోగా. శ్రావణి హెచ్ఎంగా, దివ్య నందిని సాయి తేజ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బిందు, గ్రామ సర్పంచ్ శంకర్. అంగన్వాడీ టీచర్ రాధ. పాఠశాల స్వీపర్ రవి. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజలకు మోసాలకు తావులేకుండా అవగాహన కలిగించాలి

**- అదనపు కలెక్టర్**

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రపంచ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు సందర్భంగా అవగాహన సదస్సు వరంగల్ జిల్లా డీసీఎస్ఓ కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకుంటారనీ ముఖ్యంగా ఇప్పుడున్న సమస్య గ్యాస్ అనేది ఇండ్లలోని గ్యాస్ కు కొదవలేదని వాణిజ్య గ్యాస్ మాత్రమే కొంత నియంత్రణతో పంపిణీ జరుగుతున్నదని ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు.

అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ గణేష్ మాట్లాడుతూ అన్ని అనారోగ్య సమస్యలకు తెల్లని ఆహార పదార్థాలు మూల కారణమని మళ్లీ మనం పూర్వపు ఆహార పద్ధతులు అనగా సిరి ధాన్యాలు వేపుడు లేని




పదార్థాలు తిని ఆరోగ్యాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ మనోహర్ అగ్రికల్చర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిసిబిసి జిల్లా వినియోగదారుల కేంద్రం గిరి గాని సుదర్శన్ గౌడ్, దామోదర్,యుగంధర్ శ్రీనివాస రావు, కాళిదాసు పూర్ణచందర్,సత్యనారాయణ బెజ్జంకి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ దత్తత ఇవ్వొద్దు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధి బంధమీదిగూడెం సెక్టార్ తడకమళ్ళ జడ్పిహెచ్ఎస్ లో సిడిపిఓ రేఖల మమత ఆదేశాలతో బుధవారం బేటీ బచావో బేటీ పడావో (బిబిబిపి)లో బాల్యవివాహాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులను సర్పంచ్ మేక సైదులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వి.హేమదేవి మాట్లాడుతూ ఆడపిల్లలకు 18సంవత్సరాలు నిండకుండా మగపిల్లలకు 21 సంవత్సరాలు నిండకుండా చేసే వివాహం బాల్యవివాహమని అనేక కారణాలతో బాల్యవివాహాలు చేస్తున్నారు. తల్లిదండ్రులకు పిల్లల పైఅభద్రతా భావం, వరకట్నం కారణంగా కట్నం తీసుకొన కుండా పెళ్ళిచేసుకునే మంచి పెళ్ళి సంబంధం వచ్చిందని ఈ విధమైన కారణాలతో పెళ్ళిళ్ళు చేస్తున్నార న్నారు. బాల్యవివాహాల వల్ల అనేక నష్టాలు ఉన్నాయి భవిష్యత్తు లో బాలికల ఆరోగ్యాని తీవ్రంగా దెబ్బతీస్తాయి. చిన్నవయసులోనే గర్భధారణ, మాతృ శిశుమరణాలు, ఆరోగ్యసమస్యలు, మానసిక ఒత్తిడి కుటుంబహింసకు దారితీస్తుందని బాల్యవివాహ నిరోధ చట్టం 2006ను సమాజంలోకి తీసుకువెళ్లాల న్నారు. బాలికలు చదువులో మంచి ప్రతిభను కనబరచాలని తల్లితండ్రులలో పిల్లలపై అభద్రత భావం తగ్గించేలా ఆడపిల్లలు ఉండాలని సోషల్ మీడియా ఆడపిల్లలు ఎన్నో మోసాలకు గురవుతున్నరూ తెలిసి తెలియని వయస్సులో అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలను నమ్మి లొంగిపోతున్నారన్నారు.



ఇలాంటి నేరాలకు ఆడపిల్లలు దూరంగ ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకుండా 100 కు కాల్ చేయాలనీ ఆడపిల్లల్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత, ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఆడపిల్లలకు ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలున్నాయన్నారు. ఆడపిల్లలు వద్దు అనుకున్న వాళు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయాలన్నారు.

అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1098 , 100లకు కాల్ చేసి తెలపాలన్నారు. సురక్షిత, అసురక్షిత స్పర్శ గురించి ఆడపిల్లల చదువు, ఆడపిల్లల భద్రత, అక్రమ దత్తత గురించి, పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలి అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.

కార్యక్రమంలో సూపర్వైజర్ వి.హేమదేవి, జడ్పిహెచ్ఎస్ తడకమళ్ల ఇంచార్జీ హెడ్ మాస్టర్ వై.అంకిరెడ్డి, టీచర్స్ శ్రీనివాసరెడ్డి, కవిత, శోభారాణి, స్కూల్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్స్ ఎస్కె.మెహరున్నిసా, ఎండీ.అబెద, ఎం.అంతమ్మ, జి.మాధవి, స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలి

**భూములను రెగ్యులరైజ్ చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**

**ఆలేరు/ అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ని కలిసి ఆలేరు పట్టణం, మండల పరిధిలో ఉన్న సుమారు 1600ల పేద ప్రజల ఇళ్ల స్థలాలను, భూములను 22-ఎ యాక్ట్ 1908, పి ఓ టి యాక్ట్ 1977 పేరుతో ప్రోహిబిటెడ్ జాబితాలో చేర్చగా, పిఓటి చట్టాన్ని రద్దు చేసి భూములను రెగ్యులర్ చేయాలని కలెక్టర్‌కి వినతిపత్రాన్ని



అందజేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ ఆలేరు మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గ్యాదపాక నాగరాజు, మాజీ ఎంపిటిసి రాం నర్సయ్య, ఆలేరు ఒకటవ వార్డు కౌన్సిలర్ కొమ్మల మౌనిక హరీశ్, మూడవ వ వార్డు కౌన్సిలర్ యాట శివ, నాల్గోవ వార్డు కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు, ఎండీ ఫయాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అక్షిత
గురువారం । 19 । మార్చి । 2026



## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు మంత్రి జూపల్లి ఉగాది శుభాకాంక్షలు

**నాగర్ కర్నూల్,, అక్షిత ప్రతినిధి:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 'శ్రీ పరాభవ' నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని మంత్రి ఆకాంక్షించారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. జీవితం కష్టసుఖాల సమ్మేళనం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు, దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని ఆకాంక్షించారు.

## మార్పే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ సేవలు

**తొర్రూరు, అక్షిత న్యూస్:** జాతీయ సేవా పథకం కార్యకర్తలంతా సామాజిక సేవే పరమావధిగా పనిచేయాలని ఎంజెపి బాలుర గురుకుల డిగ్రీ కళాశాల కళాశాల (పాలకుర్తి, భూపాలపల్లి) ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రసాద్, నాంచారి మదూరు సర్పంచ్ బంగారు రమేష్ లు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో కొనసాగుతున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం బుధవారంతో ముగిసింది.

చివరి రోజు ప్లాస్టిక్ నిర్మూలన పై గ్రామంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం




ఆఫీసర్ డాక్టర్ గిరి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సర్పంచ్ లు మాట్లాడారు.

సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దోహదపడుతుందన్నారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం ఆహ్వానించదగిందన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గిరి ప్రసాద్ మాట్లాడుతూ....

జాతీయ సేవా పథకం విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికి దోహదపడుతుందని, ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులు అనేక సామాజిక అంశాలు నేర్చుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రేవ్యా నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు ఆశయ సాధనకు కృషి

### భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పీడిత ప్రజల కోసం పోరాటాలు చేసిన వీరవనిత స్వరాజ్యం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికి పీడిత ప్రజల కొరకు అహర్నిశలు పోరాటాలు చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో సభ జరిగింది. మొదట ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి రంగారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం మానవాళి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె నిజాం, రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా తుపాకీ పట్టి పోరాటాలు చేసి పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత వారికి దక్కిందన్నారు. వారి పోరాట ఫలితంగానే 10 లక్షల ఎకరాలు పేదలకు పంచడం జరిగిందని వెట్టిచాకిరిని రద్దు చేయించారని అలాంటి పోరాటాలు నేటి యువతకు ఆదర్శమన్నారు. ఎత్తిన ఎర్ర జెండా దించకుండా ఆ జెండా దేశవ్యాప్తంగా రెపరెపలాడాలని ఆశించిన రోజు రావాలన్నారు. ప్రపంచ సంపదను కొందరికే దోచుకోవడం కోసం పాలకులు పెట్టుబడిదారులకు గులాంగిరి చేస్తున్నారని అలాంటి పాలకులను పారదోలి పేదలకు న్యాయం చేయాలన్నది ఆమె



ఆశయమన్నారు. అందుకు ఆమె ఎంచుకున్న మార్గం మార్క్సిజమేనని ఆ సిద్ధాంతం వల్లనే మానవాళికి విముక్తి అన్నారు. మతాల పేరుతో మతోన్మాదులు చేస్తున్న కుట్రలను వారి రెచ్చగొట్టే ప్రసంగాలను యువత వినకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవాలని ఆమె ఆశించారన్నారు. తుది శ్వాస వరకు ఆమె పోరాటాలు చేసిందని నేడు సఫలీకృతం అవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు మంగారెడ్డి, పట్టణ కార్యదర్శులు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, జగదీష్చంద్ర పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ కిట్‌ల పంపిణీ

### మున్సిపల్ చైర్మన్ బృంగి రత్న మాల ఆనంద్ కుమార్

**కల్వకుర్తి అక్షిత న్యూస్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పురస్కరించుకొని కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల ముస్లిం సోదరులకు కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ రంజాన్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పండగలు సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో సొంతంగా ఆరు రకాల వస్తువులతో పాటు బియ్యాన్ని పంపిణి చేసినట్లు తెలిపారు. దాదాపు 1000 మంది ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు హన్మనాయక్, పుట్ట రాజశేఖర్, కోడల గణేష్, చిత్తారి శ్రీనివాసులు, షేక్ ఎజాస్, కుడుముల చంద్రకాంత్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి,మాక్బుల్, మబ్బు రామరాజు కొల్లూరి రాజేష్ కుమార్, మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, చిన్న,



పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్ముల శ్రీకాంత్ సంతు యాదవ్ పార్షపాకుల శేఖర్ రావుల కేశవులు రేష్మ బేగం రెహానా బేగం కుమార్, పడకంటి వెంకటేష్,దున్న సురేష్ నరేందర్ నవీన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# ముస్లింలకు రంజాన్ తోఫా

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంజాన్ తోఫా అనేది కేవలం ముస్లింలకు ఇచ్చే కానుక మాత్రమే కాదని.. అన్ని మతాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ముస్లింలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం నియోజకవర్గానికి 1000, పురపాలికకు 250 తోఫాలు వచ్చాయని, పండుగలోపు ప్రతి ఒక్కరికి వీటిని అందిస్తామని వెల్లడించారు, ముస్లింల ప్రశాంతమైన వాతావరణంలో ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి ప్రస్తుతం వేడుకలు నిర్వహించుకోబోతున్న ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ వేడుకల నిమిత్తం ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని ఈద్గా వద్ద అన్ని వసతులు కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. మున్సిపాలిటీ చైర్మన్



అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, వావిలాల సుజీవన్, జమ్రుద్ ఖాన్, ఎండి ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్, కౌన్సిలర్ దిలీప్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం**

**420 హామీలతో ప్రజలను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల కేంద్రంలోని నూతన చలివేంద్రం ప్రారంభిస్తూ.కే హెచ్ ఆర్ ఫౌండేషన్ స్థాపించి పేద ప్రజల అవసరాలు తీరుస్తున్న ఫౌండేషన్ చైర్మన్ హరిదీప్ రెడ్డికి వారి టీంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలను భయభ్రాంతు లకు గురి చేస్తున్నారు.ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను నెరవేర్చకుండా కొద్ది రోజులు హైడ్రాతో బెంబేలెత్తి ఇచ్చారు. తరువాత మూసి



ప్రక్షాళన అంశం తీసుకొచ్చారు.తరువాత ఖమ్మం జిల్లాలో భూదాన్ భూములు గుంజుకున్నారు.తరువాత ఫ్యూచర్ సిటీ విస్తరణ అన్నారు.1908 ప్రాపర్టీ ప్రోవిటరు యాక్ట్ చట్టం 22ఏ ఒక చట్టం ఆ చట్టానికి సంబంధించిన భూముల జాబితా పంపండి అని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు పంపితే,వాళ్ళు తాసిల్దార్లకు పంపారు,వాళు ఊర్లలో ఆ ఆర్టి కింద ఉన్న భూములలో నిర్మాణాలు ఉన్నాయా లేక ఖాళీగా ఉన్నాయని సర్వే చేయించి పంపడం అన్నమాట,ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో రివిజినల్ రిజిస్టర్లో ఇంటి యజమాని లేక ఫ్లాట్ యజమాని వివరాలు సేకరించి జిల్లా కలెక్టర్లకు పంపితే అక్కడనుండి రాష్ట్ర ప్రభుత్వాలకు వెళ్తుంది, దేని గురించి వివరాలు సేకరిస్తున్నారు,శతాబ్ద కాలం గడిచిపోయిన తర్వాత మళ్లీ తెరమీదకు ఆ జీవో తేవడానికి గల కారణం ఏమిటి,ఇంకా ఎన్ని ఇండ్లు కూలగొడతారు,ఎంతమంది భూముల గుజ్జుకుంటారు, కెసిఆర్ ప్రభుత్వ హయంలో 58 59 జీవో తీసుకొచ్చి ఎల్ఆర్ఎస్ బీఆర్ఎస్ స్కీమ్స్ అంటే పథకాలు ఇచ్చినారు, ల్యాండ్ రెగ్యులరేషన్ స్కీమ్ అని




తీసుకొచ్చినారు,మీకు రికార్డులు ఉంటే కబ్జాలో ఉంటే దాన్ని రికార్డు పరంగా ఆన్లైన్లో ఎక్కించుకునే వెసులుబాటు కల్పించినారు, ఇవాళ రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడెక్కడ సీలింగ్ భూములు ఉన్నాయి,అసైన్డ్ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి,ఎక్కడెక్కడ భూదాన్ భూములు ఉన్నాయి అని ఒక కొత్త చర్యకు శ్రీకారం చుట్టారు, గ్రామాలలో ఉన్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు,తెలంగాణ ప్రజల తరపున ఎప్పుడు బిఆర్ఎస్ పార్టీ మీ సమస్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది అని అన్నారు,రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అలవాటుపడ్డ రేవంత్ రెడ్డి అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేస్తూ.. భూములు గుంజుకునే విషయంలో ముందడుగు వేస్తున్నారు,తెలంగాణ ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం,ఏనాడో అటకెక్కిన నిషేధిత జాబితాలో చేరిన జీవోలను మళ్లీ ముందుకు తీసుకురావడం అనేది తెలంగాణ ప్రజలను మోసం పుచ్చడమేనని అన్నారు, గత సంవత్సరం అక్టోబర్ లో సిసిఎల్ నుంచి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది,మండల తాసిల్దార్ లు గోప్యంగా సర్వే వివరాలు అందించడం జరిగింది, తెలంగాణ ప్రజలకు ఎలాంటి ఆస్తి నష్టం జరిగిన బిఆర్ఎస్ ప్రభుత్వం చేతులు కట్టుకొని కూర్చునే ప్రసక్తే లేదు, ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.. ఉద్యమాలు మాకేమి కొత్తేమీ కాదు..మరొక్కసారి పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాం కాంగ్రెస్ భూకబ్జాదారులారా ఖబర్దార్..మీరు చేస్తున్న అక్రమాలను అరాచకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి ఎండగడతాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్ రెడ్డి,భాష బోయిన ఉప్పలయ్య,కోరే బిక్షపతి, సోలిపురం అరుణ,యాస కవిత,యాస ఇంద్రారెడ్డి,పూర్ణ చందర్ రాజు,కాలే మల్లేష్,సత్తయ్య అబ్బ సాయిలు,యాస అంజిరెడ్డి, పురుషోత్తం రెడ్డి,గట్టు శంకర్, బూడిది వెంకన్న,లోడి మధు,అబ్బ సాయిలు,మచ్చగిరి మండల నాయకులు,యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల అభివృద్ధికి 'స్ఫూర్తి' కార్యక్రమం

**కలెక్టర్ డా. సత్య శారద**

**వరంగల్,అక్షిత బ్యూరో:** విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల పెంపొందనకు, మానసిక దృఢత్వం అభివృద్ధికి 'స్ఫూర్తి' కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.

ప్రజాపాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం వరంగల్ పట్టణంలోని ప్రభుత్వ సీకేఎం కళాశాలలో నిర్వ హించిన 'స్ఫూర్తి' కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు




కుమారస్వామి,జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ధర్మారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.వరప్రసాద్, డిబీసీడీఓ పుష్పాలత, ఆర్డీవో సుమలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదివితే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని అన్నారు. భయాన్ని జయిస్తే విజయాన్ని అందుకోవడం సులభమవుతుందని, ఆత్మవిశ్వాసం పెంపొందించు కోవాలని సూచించారు. కళాశాల పోస్ట్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ విద్యార్థులతో పాటు సమీప ప్రభుత్వ పాఠశాల 6వ నుండి 8వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలపై చర్చిం చారు. విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడి, పోటీ, సవాళ్లను ధైర్యంగా ఎదు ర్కొంటూ తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ప్రేరేపించారు.



శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి కూడా సమానంగా అవసరమని పేర్కొంటూ, పర్సనాలిటీ డెవలప్మెంట్, స్ట్రెస్ మేనేజ్మెంట్, టైమ్ మేనేజ్మెంట్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో భయాన్ని తొలగించి, వారిని సృజనాత్మకంగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉగాది వేడుకలు..**

# విద్యార్థులకు పురస్కారాల ప్రదానం

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల తెలుగు మరియు హిందీ విభాగాల నేతృత్వంలో ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ మన సంస్కృతి,సాంప్రదాయ పరిరక్షణలో ఇలాంటి వేడుకలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల చేత కవి సమ్మేళనం నిర్వహించగా పలువురు విద్యార్థులు వారి కవితలను వినిపించారు. అనంతరం కళాశాలలో ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులు అధ్యాపకులకు పంపిణి చేశారు. అనంతరం వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉగాది పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మినరసింహం, కళాశాల అకడమిక్ కో ఆర్డినేటర్ డి.జనార్ధన్,ఐ.క్యు.ఎ.సి కో ఆర్డినేటర్ డా.ఇ.శారద అధ్యాపకులు ఎం.రాజేశ్వర్, టి.దత్తాత్రేయ,డా.వి.దేవెందర్ జె.మహేశ్ పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

**- కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** పదవ తరగతి వార్షిక పరీక్షలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని, కలెక్టర్ హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ అకస్మిక తనిఖీ నిర్వహించి పరిక్ష తీరును పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు పదవ తరగతి పరీక్షలను ఎలాంటి ఆవాంఛనీయ



సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షల కొరకు 38 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని 6948 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగు నీరు, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచమన్నారు. జిల్లాలో 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రతి పరీక్ష కేంద్రానికి సిట్టింగ్స్ స్క్వాడ్ బృందాలు, విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సుపరిండెంట్, డిపార్ట్ మెంటల్ అధికారి, ఇన్విజిలేటర్లు, పాల్గొన్నారు.

# పశువులకు టీకాల కార్యక్రమం..

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** కొమురం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని ఉష గాం లో బుధవారం జైనూర్ పశువైద్యాధికారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో వెటర్నరీ అసిస్టెంట్ రాథోడ్ సికిందర్ పశు వులకు టీకాల కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ అత్రమ నిర్మల శశిపాల్‌తో కలిసి పశువులకు టీకాలు వేశారు. ఈ టీకాల కార్యక్ర మంలో 300 పశువులకు గాలికుంటు టీకాలు వేసినట్లు జై నూర్ పశు వైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ సికిందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషగం సర్పంచ్ ఆత్రం నిర్మల శశి పాల్, పశువైద్య సిబ్బంది ప్రకాష్, మంగిలాల్ రైతులు పాల్గొన్నారు.

